జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :16 పేజీలు 8 వెల : 5 మంగళవారం 07 అక్టోబర్ 2025






**నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక**

14న కౌంటింగ్..అదేరోజు ఫలితం ప్రకటన

# ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

## టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ

## టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం

## మరిన్ని పెట్టుబడులు పెట్టాలని వినతి





ముంబయి: విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్శించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను
ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు.
శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

## బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

## హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం

## సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు.
ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

**కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు.**






# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

## వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం

## ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం

## చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్

2వ

# పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు

## స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులే

## ఆ కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు

## స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలోచంద్రబాబు

విజయవాడ: స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల
ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. కంగ్రాట్స్ నారాయణ అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తుచేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చుకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. దృఢ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబర్ 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు.



# కురుపాం గిరిజన పాఠశాలను పరిశీలించిన మంత్రి

## బాలికల అస్వస్థతపై నివేదిక ఇవ్వాలని అచ్చన్న ఆదేశం

కురుపాం: పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కురుపాం గిరిజన పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై వైద్య, గిరిజన, సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. బాలికల అస్వస్థతకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనను సీఎం పర్యవేక్షిస్తున్నారని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ



బెంగళూరు: సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల
భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

## ఎనికేపాడులో అగ్నిప్రమాదం

విజయవాడ విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎనికేపాడులోని ఓ ప్రముఖ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిల్వచేసే గోదాంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడితుండటంతో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. పొగ ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. స్థానికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు ఫైర్ సిబ్బంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు



ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

## రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ



ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.
ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి.హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్

హైదరాబాద్: రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని,
మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు.



ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు.
రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మీ పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు
### వేలంలో అత్యధిక ధరకు అమ్మకం




హైదరాబాద్: టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

## సుప్రీంతీర్పు శుభపరిణామం
### 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు
### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీప్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక
ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.
సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు.

## మోగిన బీహార్ ఎన్నికల నగారా




న్యూఢిల్లీ: బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్
11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంల‌పై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంథం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# ఎన్నికల కమిషన్ సంచలన నిర్ణయాలు ...

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

పోలింగ్లో 17 మార్పులు.. చేస్తూ వాటిని కూడా బిహార్ ఎన్నికల నుండి మొదలు పెట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకున్నది. అందులో భాగంగానే కేంద్ర ఎన్నికల కమిషన్ పోలింగ్ జరిగే ప్రాంతాలలో 17 రకాలైన మార్పులు చేయాలనుకున్న వి క్రింది విధంగా ఉన్నాయి.
1. ఓటరుగా రిజిస్టరైన 15 రోజుల్లో ఓటర్ కార్డు డెలివరీ చేయాల్సి ఉంది. 2. పోలింగ్ స్టేషన్ల వద్ద మొబైల్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తాం. 3. ప్రతి బూత్లో ఓటర్ల సంఖ్య 1500 నుంచి 1200కు తగ్గింపు చేస్తున్నాం. 4. ఈవీఎం లో అభ్యర్థి కలర్ ఫొటోతోపాటు, పెద్ద సైజులో అక్షరాలు కనిపించేలా చర్యలు తీసుకుంటుంది. 5. బూత్ అధికారి అధికారిక ఐడి కార్డుతో ఉంటారు విధులకు హాజరవుతారు. 6. ప్రతి బూత్లో 100% వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తాము. 7. బూత్ లెవల్ ఏజెంట్లు అందరికీ ట్రైనింగ్ ఇచ్చి వారిని ఎన్నికలలో కూర్చోబెడతారు అని తెలిపింది. 8. బూత్ ఓట్ల లెక్కింపులో తేడాలుంటే అక్కడి వివి పాట్ లు కూడా లెక్కిస్తారు అని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. 9. బ్లో, బ్లో సుపర్వైజర్లకి ట్రైనింగ్ ఇచ్చి ఎన్నికల్లో పాల్గొనేలా చేస్తాం. 10. శాంతి భద్రతల నిర్వహణపై పోలీసులకు సెషన్స్ ఏర్పాటు చేసి కావలసినంత బందోబస్తును ఏర్పాటుకు కృషి. 11. అక్రమ ఓటర్లను తొలగించేలా ఎస్ ఐ ఆర్ తీసుకొస్తామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 12. పోలింగ్ సిబ్బందికి రెమ్యూనరేషన్ పెంపు చేసి వారితో సక్రమమైన విధులను నిర్వర్తించేలా చూస్తాం. 13. పోలింగ్ స్టేషన్ సులువుగా గుర్తించేలా ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ రీడిజైనింగ్ చేస్తున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. 14. ఈసీఐ కి గల 40 వేర్వేరు ప్లాట్ఫాంలను ఈ సి ఐ నెట్ అనే సింగిల్ డెస్టినేషన్గా మార్పు చేస్తూ అన్ని అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉంటామని ఎన్నికల సంఘం పేర్కొంది. 15. బూత్ల నుంచి అభ్యర్థుల తరఫు వారి టేబుల్స్ దూరం 200మీ. నుంచి 100మీ.కి తగ్గింపు చేస్తోంది. 16. ఎన్నికల తర్వాత ఎంతమంది ఓటేశారు, వారిలో పురుషులు, మహిళలు, ఇతరులు ఎందరో తెలుసుకునేలా సైట్లో డిజిటల్ ఇండెక్స్ అందుబాటులో ఉంచుతుంది. 17. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ మొదలయ్యేది. ఇక పై ఈవీఎంల తో లెక్కింపు మొదలుపెడతారు. ఈవీఎం ల చివరి రెండు రౌండ్ల కౌంటింగ్కు ముందు పోస్టల్ ఓట్లు లెక్కిస్తారు... అని కేంద్ర ఎన్నికల సంఘం తెలియజేసింది. ఈ అంశాలన్నీ కూడా త్వరలో బీహార్లు జరగబోయే ఎన్నికల నుంచే కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టినట్లు పేర్కొంది. తర్వాత ఏపీ, తెలంగాణలో కూడా ఈ పద్ధతులను పాటించేలా నిర్ణయం తీసుకుంటున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది.

# మొక్కజొన్నలను మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

## ఎమ్మెల్యేకు దువ్వూరు మండల రైతుల విజ్ఞప్తి.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వ్యవసాయజి అధికారులకు,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి దువ్వూరు మండల రైతుల విజ్ఞప్తి చేస్తున్నారుమొక్కజొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యాపారస్తులు రైతులను నిండా ముంచుతున్నారని ధరలు యాడికి లేకుండా అడుగుతున్నారని మేము అడిగిన రేటుకు ఇవ్వకపోతే మీ ధాన్యం కొనేవారు ఎవరు కూడా ముందుకు రారని ఒక రకంగా రైతులను బెదిరించే ధోరణిలో వ్యాపారస్తులు చేస్తున్నారని మండల రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2400/- కనీస మద్దతు ధర ఉన్నా కూడా కేవలం 1500 నుండి 2000 లోపల మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మీ ధాన్యం మేము అడిగిన రేటుకు మాకు ఇవ్వకపోతే మీ ధాన్యం మీ పొలంలోనే మగ్గిపోతుందని పరోక్షంగా హెచ్చరికలు చేస్తున్నారని రైతన్నలు పేర్కొంటున్నారు. అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు దువ్వూరు మండల వ్యాప్తంగా నీలాపురం, దాసరి పల్లె, మూడిండ్లపల్లె, బాలాయపల్లె, మధిరేపల్లె, చిన్న సింగన పల్లె, పెద్ద సింగన పల్లె, చల్లబసాయపల్లె, మనేరంపల్లె, గుడిపాడు, రామ్ సాయి నగర్, జిల్లెల్ల, భాకరాపురం, వివిధ గ్రామాలలో రైతుల మొక్కజొన్న సాగును విస్తారంగా చేశారు. కోతలు కూడా మొదలయ్యాయి. కేంద్రం మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర గత సంవత్సరంతో పోలిస్తే 175/- రూపాయల పెంచి 2400/- రూపాయల గా చేసింది. కానీ రైతులకు దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. దీనికి కారణం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని దీనివల్ల వ్యాపారస్తులు అందరూ సిండికేట్ అయ్యి ధర అమాంతం తగ్గించి రైతులను నిండా ముంచుతున్నారని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున వెంటనే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని దువ్వూరు మండలంలోని రైతులు అధికారులను మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారిని కోరుతున్నారు. వ్యాపారస్తులందరూ సిండికేట్ గా ఏర్పడి పైన రేటు బాగా పలుకుతున్న కూడా కేవలం 1500 నుండి 2000 లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల ఆరుగాలం శ్రమించి పండించిన రైతన్నకు నష్టాలే మిగులుతున్నాయని రైతుల వాపోతున్నారు. మొక్కజొన్న సాగుకు సుమారుగా ఎకరాకు 30 వేల ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. కావున వ్యవసాయ అధికారులు మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 2400/-రూపాయల కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అందులకు 700 రూపాయలు పెన్షన్ పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి...

**కొలిమిగుండ్ల అక్టోబర్ 6 (ఉదయం న్యూస్):**



నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ రాజారెడ్డి స్వగృహంలో 160 మంది అందులకు ఒక్కొక్కరికి 700 రూపాయల చొప్పున పెన్షన్ను రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోదరుడు పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి సోమవారం నాడు వారికి పంపిణీ చేశారు. తన తండ్రి బీసీ గురెడ్డి జ్ఞాపకార్థంగా 17 సంవత్సరాల నుండి తన సొంత నిధులతో అందులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. నిరుపేదలను ఆదుకోవడమే తమ లక్ష్యమని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అందులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పించిన వడ్డెర సంఘం నాయకులు

**స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓవన్న గారి 179 వ వర్ధంతి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం నాయకులు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణం నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకి బద్వేల్ పట్టణం లో వడ్డెర కాలనీలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరగ దిండ్ల. రమణయ్య జిల్లా నాయకులు తురక. సునీల్ లు మాట్లాడుతూ వడ్డే ఓబన్న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో మారుమూల గ్రామంలో సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11 న జన్మించిన ఓబన్న గ్రామము లోనే పిల్లలందరికంటే సురుకైన వ్యక్తిగా విలంబు కరసాన వంటి వాటిలలో భిన్నత్వాన్ని సూపే శక్తి సామర్థ్యాలను కలిగిన వ్యక్తిగా నారసింహారెడ్డి తండ్రి వడ్డే ఓబన్న లో చూసి సుబ్బన్నకు నీ కుమారుడు ఓబన్న, నా కుమారుడు నరసింహారెడ్డి తో కలిసి విద్య నేర్చుకుంటాడని చెప్పగా ఓబన్నను చిన్నతనంలోనే నరసింహారెడ్డి ఇంటిలో వదిలి పెట్టగా ఓబన్న అన్ని విద్యలను అప్పటి సైన్యాధిపతి దగ్గర నేర్చుకున్నారని తరువాత రేనాటి సంస్థానమునకు నరసింహారెడ్డిను సామంత రాజుగా నియమించారు. ఓబన్న , వారికి వ్యక్తిగత అంగరక్షుడుగాను ఆ సంస్థానమునకు సైన్యాధిపతిగా ఉంటూ ఉండినాడు. రేనాటి ప్రాంతంలో రైతులకు పంటలు పండకపోయినా బ్రిటిష్ వారికి పంట పొన్నును కట్టాల్సిందేనని బ్రిటిష్ వారు సాగించిన దుర్మార్గాలను రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు ,కార్మికులు అందరూ వ్యతిరేకించారు. ఆ సందర్భంగా బ్రిటిష్ వారికి రేనాటి ప్రాంతం ప్రజలకు మధ్య భీంకర పోరు జరుగుతున్నది రేనాటి ప్రాంత సంస్థానం సామంత రాజు అయిన నరసింహారెడ్డి సైన్యాధిపతి వడ్డే ఓబన్న బ్రిటిష్ వారికి మరియు బ్రిటిష్ వారి ఆగడాలను అరికట్టాలని స్వేచ్ఛ కావాలని స్వాతంత్రం రావాలని ఇంగ్లీష్ వారి చేతులలో బందీలుగా బతకలేమని కోట్లాది మంది దేశభక్తులు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలను ఉద్యమాలను సాగిస్తూ ఉండినారు, అందులో భాగంగా నోస్ట్ర రాయలసీమ ప్రాంతంలో గిద్దలూరు పేరసోమల మధ్య గల జగన్నాథ కొండపై జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారితో పోరాడిన మొదటి తరం స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా రేనాటి ప్రాంతంలో వేగు చుక్కలా నిప్పు రవ్వలా ఒక మహా ఉద్యమాన్నికి కీలక పాత్ర పోషించి 1846 అక్టోబర్ 06 న బ్రిటిష్ సైన్యం జరిపిన కాల్పులలో వీరమరణం పొందిన స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడాడు. వడ్డే ఓబన్న లాంటి వారి స్పూర్తిని ఎందరో మహానుభావులు అందిపుచ్చుకొని స్వాతంత్ర ఉద్యమంను నడిపినారు ఆ తర్వాత కాలంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ ,భగత్ సింగ్ గురుదేవ్ లాంటివారు లక్షలాదిమంది మేధావులు, యువకులు, మహిళలు ఆ ఉద్యమానికి సారధులై ముందుకు నడిచారు కోట్లాదిమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో లక్షల్లో అమరులై వీర మరణం పొందినారు. వారందరి త్యాగ ఫలితమే ఆరోజు భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం జన సేన బిజెపి కూటమి ప్రభుత్వం కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని వడ్డెర వృత్తిదారుల కు గ్రానైట్ పారులపై ,కంకర కోరీలపై ,గ్రావిల క్వారీల పై ,ఇసుక మరియు మైనింగ్ లాంటి క్వారీల అన్నింటిలో వడ్డెర వృత్తిదారుల కు పూర్తి హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ను వెంటనే చేపట్టి వడ్డెరలు ఎంతమంది ఉన్నారో తేల్చి జనాభా ప్రాతిపదికన ప్రభుత్వాలు నిధులు కేటాయించి ఆ నిధులను వడ్డెర్ల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర కార్పొరేషన్ కు 1500 కోట్లు బడ్జెట్లో కేకయించాలని ఆ నిధులను వడ్డెర్ల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చింది గాని ప్రజలందరకి ఆ ఫలితాలు అందడం లేదని పెట్టుబడిదారులు, సామ్రాజవాదులు, కార్పొరేటర్లు, బడా భూస్వాములకే స్వాతంత్రం వచ్చింది అని భావించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరకి కూడు, గుడ్డ ,గూడు అవసరమని ప్రజల అవసరాలను కేంద్ర , రాష్ట్రాలను పాలించే పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలలో ఏదో ఒక రోజు కచ్చితంగా తిరుగుబాటు వస్తుందని జోష్యం చెప్పారు. వడ్డెర వృత్తిదారులు ఇంకా అనేక చేతి వృత్తిదారులు ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూస్తున్నారని , ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల అవసరాలను గుర్తించి వారి సంక్షేమాన్ని పట్టించుకోని ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకు చేతివృత్తులు కునారెళుతున్నాయని ఆ వృత్తుల్లో కొనసాగే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాన్ని అందించాలని వారి సంక్షేమంను పట్టించుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి వృత్తిదారునికి 50 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు గంప.నారాయణమ్మ వెంకటసుబ్బమ్మ నాగమణి నర్సమ్మ బత్తల బాలయ్య ఇండ్ల వెంకటేశు వెంకటసుబ్బయ్య వెంకటరమణ పెంచలయ్య వెంకటేశు పాల్గొన్నారు.

# పంట నమోదు చేసుకున్న రైతులకి ప్రభుత్వ పథకాలు వర్తింపు... ఏవో సురేష్ బాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా అందే మద్దతు ధర,పంట నష్ట పరిహారం,ఇన్సూరెన్స్ వంటి తదితర పథకాలు వర్తిస్తాయని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. సోమవారం రోజున వ్యవసాయ శాఖ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండల వ్యాప్తంగా సుమారుగా 65 వేల ఎకరాల పంట సాగు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 59 వేల ఎకరాలు పంట నమోదు పూర్తయిందని ఆయన తెలియజేశారు. ఇంకా మిగిలిన రైతులందరూ కూడా పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే చాలా మంది రైతులు ఆధార్ లింక్ ఇంకా చేయించుకొలేదని త్వరితగతిన ఆధార్ లింక్ ను పూర్తి చేసుకోవాలని రైతులకు ఆయన తెలియజేశారు. అలాగే మండలంలో పప్పు శనగ పంపిణీ కై 2000 క్వింటాళ్లు అవసరమని ప్రభుత్వానికి నివేదిక చేయడం జరిగిందని,పప్పు శనగ పూర్తి ధర 7800 కాగా సబ్సిడీ పోను రైతు చెల్లించవలసిన వాటా 5850 ఒక క్వింటానికి రైతులు చెల్లించాలని ఆయన తెలియజేశారు. 20 కేజీల పప్పు సెనగ ధర 1170 రూపాయలు ఉంటుందని ఆయన రైతులకు తెలియజేశారు.

# దుర్గం మాబున్ని (51) మృతికి రెడ్యం సంతాపం.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

ఖాజీపేట మండలం,దుంపలగట్టు గ్రామానికి చెందిన దుర్గం మాబున్ని అనారోగ్యం తో తిరుపతి నగరం లోని రమాదేవి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందింది. మాబున్ని మృత దేహాన్ని దుంపలగట్టు లోని వారి స్వగృహానికి తీసుకురావడం జరిగింది. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి సోమవారం మధ్యాహ్నం మాబున్ని మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించి,సంతాపం వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చి ధైర్యం చెప్పారు. అందరినీ ఆప్యాయంగా పలకరించే మాబున్ని మృతి అత్యంత బాధాకరమని రెడ్య%శీ% ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు రెడ్య%శీ% నాగేశ్వర్ రెడ్డి,ఇండ్ల వెంకటరెడ్డి,మునెల్లి వెంకటసుబ్బయ్య వారి సమీప బంధువులు బిచ్చుగాల్ల సుబ్బరాయుడు,చింతకుంట అబు భకర్,చింతకుంట కమాల్ తదితరులు పాల్గొన్నారు.



# బద్వేల్ మండలంలో జరిగిన భూముల కబ్జాలపై రెవెన్యూ అధికారుల చర్యలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ మండలం కొత్తచెరువుకు చెందిన కనగండ్ల రామయ్య, అర్ధరాత్రి బాలాయపల్లికి చెందిన బి.రోసిరెడ్డి, కి చెందిన జెసిబి ద్వారా వీరపల్లి రెవిన్యూ గ్రామంలోని సర్వే నెం. 370 లోని రెండెకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నాడు. అలాగే మల్లంపేటకు చెందిన ఎన్.శ్రీనివాసరెడ్డి, తిప్పనపల్లి రెవిన్యూ గ్రామంలోని సర్వే నెం 381 382లో 6 ఎకరాల ప్రభుత్వ భూమిని అనధికారికంగా స్తంభాలు నాటి ఆక్రమించాడు.
హెచ్చరిక బోర్డు పాతిపెట్టినప్పటికీ వాళ్ళు ఆక్రమణ చేశారు.
సదరు రెవిన్యూ యంత్రాంగం జె. సి. బి. ని సీజ్ చేయడమైనది. ఆక్రమణదారులు సహకరించిన వారిపై క్రిమినల్ కేసు పెట్టి కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడబడును. ఈ సందర్భంగా బద్వేల్ మండలానికి చెందిన గ్రామీణ, మున్సిపాలిటీ ఏరియాలలో ఎవరైనా ప్రభుత్వ భూములను, ఇంటి స్థలాలను ఆక్రమించిన యెడల కఠినచర్యలు తీసుకోబడునని బద్వేల్ మండల తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు హెచ్చరించారు .



# అధిక వర్షాల వలన దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



ఎకరాకు 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందించాలి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వలన పంటలు పూర్తిగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకులు ధర్నాను నిర్వహించారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా పార్టీల పిలుపు మేరకు అధిక వర్షాల వల్ల మండలంలో దెబ్బతిన్నటువంటి పంటలన్నిటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి ఎకరాకు 50వేల రూపాయలు చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి,బ్యాంకుల్లో రైతులకు గల అప్పులన్నింటిని పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండల సహాయ కార్యదర్శి హనుమేష్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ సుల్తాన్,రైతు సంఘం మండల కార్యదర్శి చదువులు కాశీనాథ్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్,రాంపల్లి సీనియర్ నాయకులు టైలర్ లాలన్న,నరసింహుడు,రామకొండ ప్రతాప్,మద్దిలేటి,రైతు సంఘం నాయకులు రాంపల్లి రాంరెడ్డి,మద్దిలేటి చిరంజీవి,ముక్కెళ్ల గ్రామ రైతులు, మారెళ్ళ గ్రామ రైతులు,కడమకుంట్ల గ్రామ రైతులు మరియు ఇతర గ్రామాల రైతులు,పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రూరల్ ex డెవలప్మెంట్ సొసైటీ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన హోర్డింగ్స్ ను సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని తన చాంబర్లో జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ మరియు లీగల్ ఆఫీసర్ శివ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కొమ్మ చంద్రశేఖర్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి వ్యవస్థ ప్రతి పౌరుడు అంకితభావంతో పనిచేయాలని సమాజంలోని అన్ని వైపుల నుంచి బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు మరియు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని దీన్ని అతిక్రమించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని 50 గ్రామాలలోని దేవాలయాలు ,మసీదులు ,చర్చిల యందు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించబడిన హోల్డింగ్స్ ను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కోఆర్డినేటర్ కొమ్మ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి నరసింహ మరియు లీగల్ ఆఫీసర్ శివ పాల్గొన్నారు

# వనపర్తి పట్నం 23వ వార్డు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా వార్డు ప్రజల సంక్షేమమే నా లక్ష్యం బిజెపి నాయకుడు ఉందే కోటి అంజి.

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి జిల్లా వనపర్తి పట్టణానికి చెందినఉందే కోటి అంజి ,ఎస్ఎఫ్ఐ లీడర్ గా ఎదిగి %NCC% ఆల్ ఇండియా నేషనల్ ఆర్మీ క్యాంప్ ,డెహ్రాడూన్ లో గోల్డ్ మెడల్ పొందడం జరిగింది తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రావడానికి తన వంతు,పాత్ర పోషించడం జరిగింది. జై జవాన్ సేవా ఫౌండేషన్ పేరుతో వందలా దిమంది పేద ప్రజలకు సహకారాలు అందించడం జరిగింది. కరోనా మొదటి లాక్ డౌన్ రెండవ లాక్ డౌన్ లో వనపర్తి జిల్లా కేంద్రంలోని పేద ప్రజలకు ఉచితంగా జై జవాన్ సేవా ఫౌండేషన్ పేరుతో నిత్యవసర సరుకులు కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం బిజెపి పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాధ్యతలు చేపడుతున్నారు పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేసి ప్రస్తుతం 23 వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పోటీలో కొనసాగుతున్నారు. 23 వ వార్డు వల్లబ్ నగర్ వడ్డగేరి బండారు నగర్ లెవెన్, కె.వి కరెంటు తక్కువ వోల్టేజ్ ప్రజలు ఇబ్బంది పడుతుంది తెలియజేయగా తక్షణ స్పందించి అధికారులకు దృష్టికి తీసుకుపోయి త్రీఫేస్ కరెంట్100 కె వి లైన్ నూతన ట్రాన్స్ఫార్ మర్ను సాంక్షన్ చేయించి ప్రారంభోత్సవం చేయడం జరిగింది 23 వ వార్డు ప్రజలు అభినందనలు పొందడం జరిగింది. ప్రజలు ఉందే కోటి అంజి ధన్యవాదాలు, తెలియజేయడం, జరిగిందని పత్రిక విలేకరుల సమావేశంలో బిజెపి నాయకుడు ఉందే కోటి అంజి తెలిపారు.

# మాయమాటలు చెప్పి ఆపై బంగారు ఆభరణం కాజేసి

## పట్టపగలే వృద్ధురాలిని బురిడీ కొట్టించిన దొంగలు?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్







వెలిజర్లలో ఘటన వెంటనే గాలింపు చేపట్టిన స్థానికులు
ఇద్దరు దొంగలను దొరికించుకుని దేహశుద్ధి
షాద్ నగర్ పోలీసులకు అప్పగింత.

పట్టపగలే ఓ గ్రామంలో వృద్ధ మహిళలను నమ్మించి బంగారు ఆభరణాలను తళ తళ మెరిసేలా చేస్తామని చెప్పి ఆ తర్వాత బంగారు నగను కాజేసిన ఇద్దరు దొంగలను గ్రామస్తులు అత్యంత చాకచక్యంగా పట్టుకొని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.
వెలిజెర్ల గ్రామానికి చెందిన వృద్ధ మహిళ బ్యాగరి చిన్నమ్మ ఇంటి వద్దకు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు.బంగారు నగలను మెరిసేలా కడిగి ఇస్తామని చెప్పడంతో సదరు వృద్ధురాలు వారి నమ్మి వెండి కడియాలు ఇచ్చింది. వాటిని బాగా శుభ్రం చేసి మెరిసేలా చేశారు. ఆ తరువాత మెడలో ఉన్న తులంన్నర బంగారు గుండ్ల హారం కూడా మెరిసేలా చేస్తామని చెప్పడంతో వృద్ధురాలు చెన్నమ్మ నమ్మింది. అంతలోని ఇంట్లో స్టవ్ పై నీళ్ళు పోసి పసుపు వేసి అందులో నగలు వేసినట్లు నటించారు. తెల్లగా అయిందని వాటిని టిఫిన్ బాక్స్ లో పెట్టామని వృద్ధురాలికి చెప్పారు. అంతలోనే వృద్ధురాలికి మైకం వచ్చేలా చేశారు. మహిళ మత్తు నుండి కోలుకొని ఆ తరువాత స్థానికులకు తన నగ గురించి చెప్పడంతో గ్రామస్తులు అప్పటికప్పుడు అప్రమత్తమై కొత్తవారు గ్రామాల్లోకి ఎవరు వచ్చారు అని వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో టీ పాయింట్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తరసపడ్డారు వారి వద్ద తెల్లని కొన్ని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి. గ్రామస్తులు అనుమానంతో వారిని గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి నిర్బంధించారు. ఆ తర్వాత దే శుద్ధి చేయడంతో దొంగలు ఒప్పుకొని నగ తామే కాజేసినట్లు ఒప్పుకున్నారు. నగలు తీసుకెళ్లి ఓ ప్రాంతంలో దాచి పెట్టారు. చివరకు ఆ బంగారు వస్తువులు చేజెక్కించుకున్న గ్రామస్తులు వెంటనే షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలను చిత్తశుద్ధి చేసి పోలీసులకు అప్పచెప్పారు. ఈ సంఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానికులు అప్రమత్తమై వెంటనే దొంగలను పట్టుకున్న తీరు పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం పోలీసులు స్థానికంగా విచారణ జరుపుతున్నారు. దొరికిన ఇద్దరు దొంగల వద్ద యువ తెల్లని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# బదిలీపై వెళుతున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కు ఘనంగా

వీడ్కోల కార్యక్రమం నిర్వహించిన పోలీస్ అధికారులు సిబ్బంది

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది గజమాలతో మరియు మెమెంటో శాలువతో పోలీస్ కమిషనర్ గారిని ఘనంగా సన్మానించారు.అధికారులు సిబ్బంది కమిషనర్ తో పని చేసిన 21 నెలల్లో వారి యొక్క అనుభూతిని ఆనందాన్ని వ్యక్తపరిచి పూలు చల్లుతూ వారి యొక్క అభిమానాన్ని తెలియపరిచారు.ఈ సందర్భంగా డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ. సిద్దిపేటలో పనిచేయడం ఒక గొప్ప అనుభూతి అని ఎప్పుడు కూడా మరువను అని తెలిపారు, అధికారులు సిబ్బంది సమిష్టిగా పనిచేసే ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. 21 నెలల పాటు తనతో సమన్వయంతో సమిష్టిగా ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.

# బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ దాఖలైనా పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైకోర్టులో విచారణలో ఉంటే సుప్రీంకోర్టులో ఎందుకు పిటిషన్ వేయాల్సి వచ్చిందని ధర్మాసనం పిటిషనర్లను ప్రశ్నించింది. గత విచారణలో హైకోర్టు స్టే ఇవ్వలేదని అందుకే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని వారు తెలిపారు. అయితే స్టే రాకపోతే పిటిషన్ వేస్తారా, హైకోర్టులో విచారణలో ఉన్న అంశంపై తాము ఎలా విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. పిటిన్ ను కొట్టి వేసింది.
రిజర్వేషన్లను పెంచుతూ జీవో ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం.. వెంటనే స్థానిక ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసింది. అందులో రిజర్వేషన్లను బీసీలకు 42 శాతం కేటాయించారు. ఈ కేటాయింపు వల్ల సుప్రీంకోర్టు నిర్దేశించిన యాభై శాతం రిజర్వేషన్ల పరిమితి దాటిపోతోందని హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలయింది. విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను ఎనిమిదో తేదీకి వాయిదా వేసింది. అప్పటికి షెడ్యూల్ విడుదల కాలేదు. అందుకే ఎలాంటి స్టే ఇవ్వలేదు.
ఈ కారణం చెప్పి పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు ఎనిమిదోతేదీన హైకోర్టులో జరగబోయే విచారణే కీలకం. ఆ రోజున కోర్టు తీసుకునే నిర్ణయాన్ని బట్టి తొమ్మిదో తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తారా లేదా అన్నది తేలే అవకాశం ఉంది.

# బాకీ కార్డుతో ప్రభుత్వరంగు బట్టబయలు చేయండి.

కె.సి.ఆర్ ది సంక్షేమ పాలన. కాంగ్రెస్ పార్టీది విధ్వంస పాలన.



ఉదయం న్యూస్ వనపర్తి..

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడం ఖాయం.
పెద్దమందడి మండల బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి పెద్దమందడి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఈరోజు ఇట్టి సమావేశములో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ
10ఏండ్ల ప్రజా సంక్షేమ పాలన 2ఏండ్ల విధ్వంస పాలన చూసి ప్రజలు విసిగిపోయారని అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పథకాలు అమలు చేయకుండా ప్రజలను హరిగోస పెడుతున్నాడని కె.సి.ఆర్ చేసిన అభివృద్ధి మనం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి మాత్రమే నేడు కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కాగితాలకు పరిమితం అయ్యిందని ఆయన అన్నారు.
కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను విస్తృతంగా ప్రచారం చేసి మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో నాయకులు జగదీశ్వర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, విజయ్ కుమార్ వేణు యాదవ్,నాగేంద్రం యాదవ్,సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

# నాడు వైయస్ జగన్ పై విష౦ చిమ్మారు... నేడు నకిలీ మద్యం ప్లాంట్స్ నే ఏర్పాటు చేశారు.

**నకిలీ మద్యం ప్లాంట్ వ్యవహారంలో బిగ్ బాస్ ఎవరో గుర్తించాలి.**

**నకిలీ మద్యం కేసును సీబీఐ కి అప్పగించాలి.**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి డిమాండ్.**

కడప ఉదయం ప్రతినిధి




వైయస్ జగన్ సర్కార్లో ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం వ్యాపార%శీ% చేసినా, అందులో ఎవరి ప్రమేయం లేకపోయినా ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ తో పాటు గల్లీ లీడర్లు సైతం వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విష%శీ% చిమ్మి,రాజకీయంగా లబ్ధి పొందారని నేడు కూటమి సర్కార్ అగ్ర నేతల కనుసనల్లోనే తెలుగుదేశం పార్టీ నేతలు ములకలచెరువులో నకిలీ మద్యం ప్లాంట్ ఏర్పాటు చేసి వందల కోట్ల రూపాయల నకిలీ మద్యం వ్యాపారం చేశారని దీని వెనుక ఉన్న బిగ్ బాస్ ఎవరో గుర్తించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో సోమవారం సాయంత్రం రెడ్య%శీ% విలేకరులతో మాట్లాడుతూ... దీని వెనుక బిగ్ బాస్ లు లేకపోతే ఇంత పెద్ద నకిలీ మద్యం స్కాం జరగదనేది జగమెరిగిన సత్యం అని ఆయన తేల్చి చెప్పారు. కూటమినేతలు సచ్ఛీలురని, నిజాయితీకి మారుపేరని చెప్పుకునేందుకు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి, టిడిపి నేత సురేంద్రనాయుడు ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని దీనిని రాష్ట్ర ప్రజలు నమ్మరు గాక నమ్మరని ఆయన స్పష్టం చేశారు. తాను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు తంబళ్లపల్లె టిడిపి రాష్ట్ర పరిశీలకునిగ ఉండేవాడినన్నారు. టిడిపి ని ఎన్నో ఏళు ్లగా నమ్ముకొని ఉన్న ప్రజాబలం గల నేత,మాజీ శాసనసభ్యుడు శంకర యాదవ్ ను కాదని ఎన్నికల ముందే జయ చంద్ర రెడ్డికి టికెట్ ఇచ్చారంటేనే దీని వెనుక మతలబు ఉన్నట్టు స్పష్టమైందన్నారు. ములకల చెరువులో నకిలీ మద్యం ప్లాంట్ ఉన్నట్లు బయటపడిందని,ఇదే కాక రాష్ట్రంలో మరిన్ని ప్లాంట్లు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందని వాటి వెనుక ఉన్న బడా నేతలను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మద్యం కేసులో వైసీపీ నేతలు హస్తం లేనప్పటికీ జగన్ కు అనుకూలంగా ఉన్న నేతలు అందరిని జైలుకు పంపి వారికి బెయిల్ రాకుండా చాలా రోజులు వేధించి పైశాచిక ఆనందం పొందారన్నారు. ప్రజల్లో వైఎస్ఆర్సిపిని,జగన్ ను చులకన చేసేందుకు కూటమి సర్కార్ దుష్ట పథకం వేసిందని, కుట్ర పన్నిందని ఆయన దుయ్యబట్టారు. జగన్ సర్కార్ లో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నడిపితే దానిని నకిలీ మద్యం గా ప్రజల ఆరోగ్యాన్ని హరించే విష%శీ% గా ప్రచారం చేసిన కూటమినేతలు నేడు నకిలీ మద్యంతో ఎందరికి కిడ్నీలు,లివర్లు పాడై ఉంటాయో నని ఆయన ఆవేదన చెందారు. హైవేకు ప్రక్కనే, జనసంచారం ఉన్న ప్రాంతంలోనే నకిలీ మద్యం ప్లాంటు ఏర్పాటు చేశారంటేనే దీని వెనుక కీలక వ్యక్తులు, బిగ్ బాస్ లో ఉన్నట్లు స్పష్టమైనందున నకిలీ మద్యం కేసును సిబిఐ కి అప్పగించాలని రెడ్య%శీ% డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షుడు మూలే భరత్ రెడ్డి ,వైఎస్ఆర్సిపి మైదుకూరు మండల అధ్యక్షుడు కే.పి లింగన్న లు పాల్గొన్నారు.



# బోదనాభ్యసన స్థాయి మెరుగుపడాలి.

జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

ఉదయం న్యూస్ అల్లూరి

జిల్లా పాడేరు, అక్టోబర్ 06: మెరుగైన విద్యను అభివృద్ధిసించేదిశగా శిక్షణ, బోదనాభ్యసనాస్థాయి మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.పాడేరు మండలం లో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల, శ్రీ కృష్ణాపురం లో సమగ్ర శిక్ష ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం ను గౌరవ జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ గ ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో అన్నీ స్కూల్లలో బోదనాభ్యసనా స్థాయిలు పెరగాలని, కనీస అభ్యసన స్తాయిలు అన్నీ స్కూల్ లలో మెరుపడాలని అన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరులో ఉన్న అన్నీ ప్రభుత్వ యాజమాన్యాల ఉపాద్యాయులకు (టీచింగ్ ఎట్ రైట్స్ లెవెల్ ) శిక్షణ సోమవారం అక్టోబర్ 06 నుండి జిల్లాలోని అన్నీ మండల కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు మరియు లెక్కలు బోధించే ఉపాధ్యాయు అందరికీ రెండు విడతలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది.
మొదటి విడత శిక్షణ అక్టోబర్ 06 నుండి 08 వ తేదీ వరకు జరుగును, రెండవ విడత శిక్షణ అక్టోబర్ 09 నుండి అక్టోబర్ 11 వరకు జరుగును.మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులు నాన్ రెసిడెన్సియల్ మోడ్ లో జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి మొదటి విడత లో మొత్తం 3111 మంది ఉపాధ్యాయులు రెండవ విడత లో మొత్తం 3098 మంది ఉపాద్యాయులు శిక్షణ పొందనున్నారు, 128 రిసోర్స్ పర్సన్ లు పని చేయనున్నారు . రాష్ట్ర స్థాయి నుండి 80 ఎస్ ఆర్ పి లు శిక్షణ పర్యవేక్షణ కు రానున్నారు.
ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు పదక సమన్వయకర్త డాక్టర్ వి ఏ స్వామి నాయుడు, జిల్లా విద్యా శాఖాదికారి బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి శ్రీ డాక్టర్ వి ఏ స్వామి నాయుడుతో పాటు పాడేరు మండల విద్యాశాఖాదికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్ లు, డిఆర్పిలు, జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది, పాడేరు మండల సిఆర్పిలు ఉన్నారు.

# భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలనీ కోరుతూ తహాసిల్దార్-జి.సుభద్రమ్మ కు వినతిపత్రం సమర్పించిన రైతు సంఘం నాయకులు



ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

పాములపాడు:- ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం అంచనా వేసి వెంటనే ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, వైయస్సార్ మండల రైతు విభాగం అధ్యక్షులు పి.అంబయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్న లు, రైతులతో కలిసి
తహాసిల్దార్- జి.సుభద్రమ్మ కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రైతు విభాగము మండల అధ్యక్షుడు పి.అంబయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి టీ.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.స్వామన్న లు మాట్లాడుతూ తుపాను వరదల వల్ల రైతులు పూర్తిగా కుదేలై నష్టాలు ఊబిలో కూరుకు పోయారని అన్నారు. అప్పుల భారంతో ఉన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని, అదేవిధంగా రబీ సీజన్లో
రైతుల కావలసిన విత్తనాలు ఉచితంగా అందించాలని, ఎరువులు సబ్సిడీకి అందించాలని, సకాలంలో రైతులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలన్నారు. పసుపు, మొక్కజొన్న, సోయాబీన్, మిరప, పత్తి, ఉల్లిగడ్డ, వరి వంటి పంటలు వేసి భారీగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులు వేసిన పంటలను ఆయా గ్రామాలలో పరిశీలించి పంట నష్టపరిహారం అంచనా వేయాలన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షానికి వ్యవసాయ అధికారులు కేవలం 370 హెక్టార్లలో మాత్రమే అంచనా వేశారని, కానీ సెప్టెంబర్ నెల కురిసిన భారీ వర్షాల వల్ల దాదాపుగా చాలా హెక్టార్లలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే అధికారులు వెళ్లి పరిశీలించి పంట నష్టపరిహారం రాయాలని అన్నారు.
అంతే కాకుండా నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 40 వేల రూపాయలు పంట నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా పంట నష్టపరిహారం అంచనా వేస్తే తిరిగి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు అధికారులను హెచ్చరించారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా పంట నష్టపరిహారం అంచనా వేయాలని వారు కోరారు. ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగుపై వంతెన ఏర్పాటు చేసి, రబి సీజన్లో వరదల వల్ల పంటలు నష్టపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, బాల యేసు, కే.ప్రతాప్, గాలి గౌడు, రామమూర్తి యాదవ్, బరిగల.తిమ్మయ్య, కె.ఏసేపు, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 60 ఫిర్యాదులు

విచారణ జరిపి చట్ట పరిధిలో సత్వర న్యాయం అందిస్తాం...

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 06-10-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %చీ%. యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 60 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... .నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి 3,80,000/-సంతోష్ మరియు మధు అనే వ్యక్తులు డబ్బులు తీసుకొని ఉద్యోగం తెప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారు. నాకు న్యాయం చేయండని బొల్లవరం స్వాములు అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

.2021 సంవత్సరంలో పాతమడుగుల గ్రామ పొలిమేర నందు రెండు ఎకరాల భూమిని 8 లక్షల రూపాయలకు లక్ష్మీ నరసయ్య,మద్దిలేటి, కస్తూరయ్య, మధుబాబు వ్యక్తులు నాకు అమ్మడం జరిగింది. సదరు భూమిని వేరే వ్యక్తులకు విక్రయించి నన్ను మోసం చేసినారని పాతమడుగుల గ్రామానికి చెందిన జి. పుల్లయ్య అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

నా కారును వైయస్సార్నగర్ లో నివాసం ఉంటున్న %ఖ%.బ్రహ్మానంద రెడ్డి అను వ్యక్తి తీసుకొని వెళ్లి బాడుగ ఇవ్వకుండా కారు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని శ్రీనివాసరెడ్డి అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

**వడ్డెర జాతి వీరుడు వడ్డే ఓబన్న గారి 179వ వర్ధంతి సందర్బంగా వారికి ఘన నివాళులు??.**

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మొదటితరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న గారి 179 వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది

లిస్వాతంత్రం కోసం తన మిత్రుడు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డే ఓబన్న గారు బ్రిటిష్ వారితో చివరి శ్వాస వరకు విరోచితంగా పోరాడి 39 సంవత్సరాల వయస్సులోనే వీరమరణం చెందారు. బానిసలుగా బ్రతుకుతున్న ప్రజలకు వడ్డే ఓబన్న గారి పోరాటం నేటి తరాల వారికి స్పూర్తిదాయకం. నేడు వడ్డే ఓబన్న గారి వర్ధంతి సందర్భంగా వారిని వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, మాతృభూమి విముక్తి కోసం బ్రిటిష్ పాలకులపై విరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న 179వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాం . ఓబన్న త్యాగాలు మా రిజర్వేషన్ పోరాటానికి పునాది, 18వ శతాబ్దంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అకుంఠిత ధైర్యంతో సైన్యాన్ని నడిపిన ధీరుడు వడ్డే ఓబన్న , ఆయన పోరాట స్ఫూర్తి సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న నిబద్ధత మన వడ్డెర జాతికి మార్గదర్శ మనీ జాతీయ వడ్డెర సంఘం నాయకులు మరియు జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పక్కల శ్రీనివాసులు, మంజుల వెంకటస్వామి, కరెంటు శ్రీనివాసులు, పృధ్వి రాజు, కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి

పిజిఆర్ఎస్‌కు 222 దరఖాస్తులు

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీతకాల పరిమితిలోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. లిఅంతకుముందు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించి, సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 2,017, రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 539 ఉన్నాయని గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ స్వీకరణ తక్కువ శాతం ఉందని వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు. లిఅన్ని సంక్షేమ హాస్టళ్ళు, స్త్రీ శిశు సంరక్షణ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత క్షేత్రాధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ళలో తనిఖీలు నిర్వహిస్తూ లోపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:గోస్పాడు మండలం, ఎం.చింతకుంట్ల గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకటేశ్వర్లకు సర్వే నెం.247, 232లో ఉన్న ఒక సెంటు భూమిని గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని సదరు భూమిని ఆన్లైన్ లో ఎక్కించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

ఆళ్లగడ్డ మండలం, జి.జంబులదిన్నె గ్రామానికి చెందిన బి.శ్రీరామ్ కు సర్వే నెం.328/ఎ2లో రెండు ఎకరాలు, సర్వే నెం.328/బి2లో 0.40 ఎకరాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు, కానీ ఆన్లైన్ లో 2.20 ఎకరాలు మాత్రమే చూపుతోందని అందుకు తగు చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. పాణ్యం మండలం ఎస్సీ కాలనీకి చెందిన నెరవాటి పుల్లమ్మ తన భర్త అనారోగ్యంతో మృతి చెందారని వారి జీవనోపాధి కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 222 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓ జారీ చేసారు.

# అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

**ఉదయం న్యూస్: దేవనకొండ అక్టోబర్ 6**



అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, మండల సహాయ కార్యదర్శి సి. బజారి లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ఎర్రగోటి శేఖర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వ్యవసాయ శాఖ అధికారి కి మరియు తాసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు హరిశ్చంద్ర, కిష్టన్న, భూపేష్, చిన్న మద్దిలేటి, వీరంజి, రవి, అనుమప్ప,రమేష్, వీరస్వామి, ప్రసాద్,ఓంకార్, భాస్కర్,మాబాష, రషీద్ , రంగడు, శ్రీనివాసులు, సురేష్, ఆటో రంగయ్య, మురళి, కోదండ,రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాటుపడాలి

**రాయచోటి,అక్టోబర్ 06:**




(ఉదయం ప్రతినిధి) ఆలోచనత్మకమైన విధానాలు వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అధ్యాపకులు పాటుపడాలని ప్రొఫెసర్ డాక్టర్ వివేకానంద సూచించారు సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి. హెచ్. రత్నకుమారి , ప్రొఫెసర్, ఆర్కే వ్యాలీ హాజరై విలువైన సూచనలు అందించారు. అలాగే విశిష్ట అతిథిగా డాక్టర్ జి.ఎన్. వివేకానంద పాల్గొని ఉపాధ్యాయుల అభివృద్ధి, ప్రాధాన్యతపై వివరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సి. హెచ్. రత్నకుమారి,నేటి విద్యా వ్యవస్థలో బోధన విధానాలు వేగంగా మారుతున్నాయని, ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతికతతో పాటు సృజనాత్మకతను కలగలిపి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. బోధకులు నిరంతర అభ్యాసంతో, పరిశోధన దృష్టితో తమ జ్ఞానాన్ని విస్తరించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించగలరని తెలిపారు. డాక్టర్ జి.ఎన్. వివేకానంద మాట్లాడుతూ, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలు, పరిశోధనాపరమైన దృక్కోణం, మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనా పద్ధతులు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యాసంస్థల్లో అకడమిక్ నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యజమాన్యం ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు రీసెర్చ్ ఆధారిత బోధనను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ ఎడిపి నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిధుల మంజూరుకు సహకరించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు గారికి, యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కృష్ణయ్య గారికి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రశాంతికృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్‌లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని చురుకుగా స్పందించారు. కార్యక్రమాన్ని సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి సుమారు 38 మంది అధ్యాపకులు హాజరయ్యారనితెలియజేశారు. అంతిమంగా, పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు తమ బోధనా నైపుణ్యాల పెంపుదలకు, విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడంలో ఎంతో దోహదం చేస్తాయనిఅభిప్రాయపడ్డారు. సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు వివేకానంద డైరెక్టర్ సుధాకర్ రెడ్డి

# పునః ప్రారంభమైన బొందిమడుగుల బ్రిడ్జ్ నిర్మాణ పనులు

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యామ్ బాబు.**

**49 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమైంది.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ యండ చౌడప్ప ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ నేతృత్వంలో బొందిమడుగుల గ్రామం నుండి మారెళ్ల గ్రామం మధ్యలో ఉన్నటువంటి బ్రిడ్జ్ కు సోమవారం రోజున పూజా కార్యక్రమాలు చేసి బ్రిడ్జ్ నిర్మాణ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యామ్ కుమార్ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలైన బ్రిడ్జ్ నిర్మాణం,గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ హైస్కూల్ గా అయ్యేటట్లు చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారమే నెరవేరుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని,గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లా క్రితం కురిసిన భారీ వర్షాలకు బొంది మడుగుల గ్రామం బ్రిడ్జ్ కుప్పకూలడంతో గత వైస్సార్సీపీ ప్రభుత్వం ఎలాగైనా బ్రిడ్జ్ నిర్మాణం చేపడుతామని చెప్పి మాట తప్పిందని, కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు తుచా తప్పకుండ నెరవేర్చే ప్రభుత్వమని ఇది ప్రజల ప్రభుత్వం కాబట్టి ప్రజల కష్టాలను తెలుసుకుని రాష్ట్రంలోని ప్రజలకు సూపరిపాలన అందివ్వడమే ధ్యేయంగా దూసుకెళ్తున్న ప్రభుత్వమని తెలియజేశారు. బొందిమడుగుల బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వం 49 లక్షల నిధులను మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు దుబ్బ కాశిం,గ్రామ టీడీపీబూత్ ఇంచార్జ్ వీరేంద్ర,టీడీపీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతో సమీక్ష

**కర్నూలు, 06-10-2025**

స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన కి సంబంధించిన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ %ు% రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి లుపాల్గొన్న ఎమ్మెల్సీ లు, ఎంపీ లు, కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ను, ఎమ్మెల్యే లు, కార్పొరేషన్ చైర్మన్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు.

**శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో కన్వాక్స్ సర్వీస్ ఎల్ ఎల్ సి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా**

శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో అక్టోబర్ 9వ తేదీన ఉదయం 9 గంటలకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ మేరకు హాజరై ఉపాధి అవకాశం పొందగలరని ఆయన తెలిపారు ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యేవారు వారి విద్యార్హత పత్రాలను బయోడేటా ఆధార్ కార్డ్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తెచ్చుకోవాల్సిందిగా తెలిపారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి యు వి ఎస్ కుమార్ కే ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్ లకు జాతీయ సేవా పురస్కారం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



అవార్డు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ మరియు తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి పాన్ ఇండియన్ సోసియో కల్చరల్ అసోసియేషన్ మరియు జనయేత్రి ఫౌండేషన్ వారు హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించిన గాంధీ ఇన్స్పిరేషనల్ అవార్డు - 2025 జాతీయ అవార్డు ను నంద్యాల జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు, రాచమడుగు సుందర్ లకు అందించారు. నిర్వాహకులు అద్దంకి రాజా మాట్లాడుతూ సమాజ సేవను తమ కర్తవ్యంగా భావించి సేవ చేస్తున్న దేశ నలుమూలల నుండి 15 మందికి ఈ పురస్కారాన్ని అందించామని ఆంధ్రప్రదేశ్ నుండి నంద్యాలకు చెందిన రాచమడుగు చందు, సుందర్ లకు వారి సేవలకు గాను ఈ అవార్డు ను అదించడం జరిగింది అని అన్నారు. రాచమడుగు చందు సుందర్ లు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని యువతను సేవ వైపు మళ్లించిన ఘనత మన జాతిపిత గాంధీజీ గారికి దక్కుతుంది. గాంధీజీ ఇన్స్పిరేషనల్ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ మరియు తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనా చారి చేతుల మీదుగా అందుకోవడం గౌరవ భావిస్తున్నామని సేవా భావం కలిగిన వ్యక్తులను ప్రోత్సహించడం అనేది చాలా గొప్ప విషయమని జాతీయ పురస్కారం దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు తెలంగాణ ప్రముఖులు పాల్గొన్నారు





**బళ్ళారి చౌరస్తా దగ్గర ఎస్.ఏ.పీ క్యాంప్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ తగ్గింపు ప్రదర్శనను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ప్రారంభించారు.**

# తిరుమల తరహాలో శ్రీశైలం క్షేత్రాన్ని అభివృద్ధి: సీఎం చంద్రబాబు



అమరావతి: శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవాదాయ, అటవీశాఖల అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన దివ్యక్షేత్రంగా వెలుగొందుతోన్న ఆలయ సమగ్రాభివృద్ధిపై చర్చించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై సమీక్షించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆధ్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు స్పష్టంచేశారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను అనుసంధానించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. శ్రీశైలంలోని పులుల అభయారణ్యం అభివృద్ధికి సూచనలు చేశారు. భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా, ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న సందర్భంగా సౌకర్యాలు విస్తరించాలని సూచించారు. శబరిమల సహా ఇతర దేవాలయాల్లో సౌకర్యాలను పరిశీలించి శ్రీశైలాన్ని అభివృద్ధి చేద్దామని పేర్కొన్నారు.

# ఆటో డ్రైవర్లకు చంద్రబాబు చేసింది ఘరానా మోసం: షర్మిల

ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై చంద్రబాబు సర్కారు మోసం చేసిందన్న షర్మిలకూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

13 లక్షల మందికి హామీ ఇచ్చి, 2.90 లక్షల మందికే పరిమితం చేశారని ఆరోపణ

గత వైసీపీ ప్రభుత్వానికి, ఇప్పటి టీడీపీకి ఈ విషయంలో తేడా లేదని వ్యాఖ్య

డ్రైవర్లందరి ఖాతాల్లో రూ.15 వేలు జమ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

ట్యాక్సీ, భారీ వాహన డ్రైవర్లకూ పథకాన్ని వర్తింపజేయాలని సూచన



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత అమలుకు పొంతన లేదని, ఇది డ్రైవర్లను ఘోరంగా మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలోని డ్రైవర్ సోదరులకు మసిపూసి మారేడుకాయ చేశారని మండిపడ్డారు."చంద్రబాబుగారి హామీలు బారెడు.. వాటి అమలు మాత్రం మూరెడు. ఏ పథకం అమలు చేసినా సగం సగమే. అన్నింటా కోతలే. నేడు ఆటో డ్రైవర్ అన్నలకు చంద్రబాబు గారు చేసింది ఘరానా మోసం. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఎన్నికల్లో ఊదర గొట్టిన ప్రసంగాలకు, అమలు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో 15 వేల పథకానికి పొంతనే లేదు. ఖాకీ చొక్కాలు వేసుకుని, ఆటోల్లో తిరిగినట్లు ఫొటోలకు పోజులిచ్చి, వారి కుటుంబాలను ఉద్ధరించినట్లు కాకమ్మ కబుర్లు చెప్పి, డ్రైవర్ అన్నలకు మసి పూసి మారేడుకాయ చేశారు. ఆటో డ్రైవర్లను మోసగించడంలో గత వైసీపీ ప్రభుత్వానికి, నేడు కూటమి ప్రభుత్వానికి తేడా లేదు. ఇద్దరూ దొందు దొందే. రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్ కి ఏటా 15 వేలు ఇస్తాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఓనర్ కం డ్రైవర్ కింద 2.60 లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర ఇచ్చిందని నాడు మీరు ఎద్దేవా చేశారు. 13 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే 10 శాతం మందికి కూడా పథకం దక్కలేదని మండిపడ్డారు. అర్హతలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. అన్ని మాటలు చెప్పి 15 వేల పథకాన్ని కేవలం 2.90 లక్షల మందికే ఎలా ఇచ్చారు చంద్రబాబు గారూ? రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన డ్రైవర్ల సంఖ్య %=రూ% లెక్కల ప్రకారం సుమారు 15 లక్షలు. పోనీ మీ లెక్క ప్రకారం 13 లక్షల మంది బ్యాడ్జి కలిగిన వారికి కాకుండా మీరు కూడా 10 శాతం మందికే ఎలా ఇచ్చారు? మీరు సైతం ఓనర్ కం డ్రైవర్ విధానాన్ని ఎందుకు ఎంచుకున్నారు ? ఆటో తోలుకొని బ్రతికే వారిని ఎలా విస్మరించారు? పథకంలో కోత పెట్టేందుకు 18 నిబంధనలు ఎందుకు పెట్టారు? గత ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో 30 వేల మందికి అదనంగా ఇచ్చిన మీరు 13 లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఉద్ధరించినట్లా?ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 13 లక్షల మంది డ్రైవర్లకు పథకాన్ని వర్తింపజేయండి. అందరికి 15 వేల చొప్పున అకౌంట్లలో వేయండి. ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ వెహికల్ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్క డ్రైవర్ కి కూడా 15 వేలు ఇవ్వండి. అన్ని వర్గాల డ్రైవర్లతో కూడిన సాధికార సంస్థను ఏర్పాటు చేయండి" అని షర్మిల తన ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రబాబు గారూ... మీ అలసత్వం కారణంగానే పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు: జగన్

కురుపాం గురుకులంలో ఇద్దరు విద్యార్థినల మృతి చెందారంటూ జగన్ ఫైర్

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని తీవ్ర విమర్శ

పాడైన ఆర్వో ప్లాంటును పట్టించుకోకపోవడమే కారణమని ఆరోపణ

మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్

ఇవి ప్రభుత్వ హత్యలేనని, సీఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య

ప్రభుత్వ పాఠశాలలను ఉద్దేశపూర్వకంగా నాశనం చేస్తున్నారని విమర్శలు



పార్వతీపురం :మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందినా ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అలసత్వం కారణంగానే ఈ దారుణం జరిగిందని, ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి, మృతుల కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "కురుపాం గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంటు పాడవ్వడంతో విద్యార్థులు కలుషిత నీరు తాగారు. దీనివల్ల పచ్చకామెర్లు సోకి కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే ఇద్దరు బాలికలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మరో ఎంతోమంది తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. 611 మంది చదువుతున్న పాఠశాలలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. ఒక ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా అని ప్రశ్నిస్తూ, "ముఖ్యమంత్రిగా మీరు, ఇంతమంది మంత్రులు ఉండి ఏం చేస్తున్నారు? గిరిజన, పేద పిల్లల ప్రాణాలంటే అంత చులకనా?" అని నిలదీశారు.

తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలను గుర్తు చేస్తూ, "పేదల తలరాతను మార్చేది చదువేనని నమ్మి, 'నాడు-నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను దేవాలయాలుగా మార్చాం. కరెంటు, ఫ్యాన్లు, ఫర్నిచర్, డిజిటల్ ప్యానెళ్లు, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు వంటి 11 రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం. పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షించాం" అని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రైవేటు సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వ విద్యా వ్యవస్థను క్రమంగా నాశనం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం, టోఫెల్ శిక్షణ, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, గోరుముద్ద వంటి పథకాలన్నింటినీ దెబ్బతీశారు. మీ దుర్మార్గాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురైతే పట్టించుకునే నాథుడే లేడు. హాస్టళ్లలో విషాహారం తినడం, అనారోగ్యం పాలవడం సాధారణమైపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిర్లక్ష్యమే కురుపాం బాలికల ఉసురు తీసిందని పేర్కొన్న జగన్, ప్రభుత్వం తక్షణమే కళ్లు తెరవాలని హితవు పలికారు. పాఠశాలల్లో వసతులపై, విద్యార్థుల ఆరోగ్యంపై వెంటనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. మరణించిన విద్యార్థినుల కుటుంబాలకు

ప్రభుత్వం తరఫున తక్షణమే రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వం చేసిన తప్పిదం కాబట్టే ఈ పరిహారం ఇవ్వాలని స్పష్టం చేశారు.

# చలాన్ల విషయంలో కఠినంగా మారనున్న రూల్స్.. నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు

కేంద్ర రవాణా శాఖ ముసాయిదా ప్రకటన విడుదల

చలాన్లు కట్టకుండా వదిలేస్తే లైసెన్స్ రద్దవుతుంది జాగ్రత్త

45 రోజులు దాటితే వెహికల్ సీజ్

**హైదరాబాద్:** ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనం నడుపుతున్నారా.. మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్ పడినా పట్టించుకోవడంలేదా.. అయితే, మీరు అప్రమత్తం కావాల్సిన సమయం వచ్చేసింది. పెండింగ్ చలాన్లు ఎన్ని ఉన్నా పోలీసులు ఆపినప్పుడు కడదాంలే అనుకుంటే ఇకపై కుదరదు. చలాన్ పడిన 45 రోజుల్లోగా చెల్లించలేదంటే అంతే.. ఐదు చలాన్లకు మించి పెండింగ్ లో ఉంటే లైసెన్స్ రద్దయినట్లు మీ మొబైల్ కు మెసేజ్ వస్తుంది. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు కూడా.. మీ వాహనాన్ని ట్రాఫిక్ సిబ్బంది సీజ్ చేసే అవకాశం ఉంది. పెండింగ్ చలాన్ల విషయంలో కేంద్రం కఠిన చర్యలను ప్రతిపాదిస్తూ సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది.చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

**కొత్త రూల్స్ ఇవే..**

మోటారు వెహికిల్ యాక్టు కింద ఒక వాహనంపై 5 లేదా అంతకంటే ఎక్కువ చలాన్లు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సస్పెండ్ చేయొచ్చు.

చలాన్ చెల్లించడానికి ప్రస్తుతం ఉన్న 90 రోజుల గడువు 45 రోజులకు తగ్గింపు. ఈ గడువు దాటితే సదరు వాహనాన్ని అమ్మడం కుదరదు. డ్రైవింగ్ లైసెన్సులో మార్పులకు కానీ రెన్యువల్ కు కానీ వీలుండదు.చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది.

ప్రస్తుత నిబంధనల ప్రకారం.. వాహనం ఎవరు నడిపినా రూల్స్ అతిక్రమిస్తే వాహన యజమాని పేరుపైనే చలాన్ జారీ అవుతోంది. ఇకపై, వాహనం నడిపిన వ్యక్తిని బాధ్యుడిగా చేయనున్నారు.





# వరద బాధితులకు పైసల్లేవ్.. మూసీకి లక్ష కోట్లా?

**హైదరాబాద్:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కమీషన్లు దండుకోవడానికే ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి డ్రామాలకు తెరలేపిందని విమర్శించారు.రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ సుందరీకరణకు ఏకంగా లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దారుణమని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఇది కేవలం కమీషన్ల కోసమే చేపట్టిన పథకమని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా ఆయన వ్యక్తిగత విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, ఆ భయంతోనే ఆయనపై నిత్యం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు.రాష్ట్ర బీజేపీ నేతలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో 8 మంది ఎంపీలను గెలిపిస్తే, వారు రాష్ట్రానికి కనీసం 8 యూరియా బస్తాలు కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీకి ఓటు వేయడం వృథా అని ఆ పార్టీ ఎంపీలే స్వయంగా నిరూపించారని ఆయన వ్యాఖ్యానించారు.

# బస్సు ఛార్జీలు పెంచితే బడుగుజీవులు ఎలా బతకాలి?




హైదరాబాద్: జంట నగరాల్లో సిటీ బస్సు చార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్కసారి కనీస చార్జీని ఏకంగా 10 రూపాయలు పెంచడం దుర్మార్గమని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో బస్సు చార్జీలు పెంచడం వల్ల ప్రతి ప్రయాణికుడిపై నెలకు అదనంగా 500 రూపాయల భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కనీస చార్జీపై ఏకంగా 50 శాతం పెంచడం దారుణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల బస్ పాస్ చార్జీలు, టీ-24 టికెట్ ధరలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలపైనా భారం మోపుతోందని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం విఫలమవడం వల్లే ఆర్టీసీ దివాళా తీసిందని, ఇప్పుడు ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.రాజధాని వాసులపై రోజుకు కోటి రూపాయల భారం మోపే ఈ నిర్ణయం, హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రికి ఉన్న కక్షను స్పష్టం చేస్తోందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# అల్లు అర్జున్‌తో పవన్..



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంట విషాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఆయన నాన్నమ్మ, నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత హాస్య నటుడు అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ (94) నిన్న కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు. మెగా ఫ్యామిలీలో అందరూ అల్లు నివాసానికి వెళ్లి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అయితే వారితో పవన్ కళ్యాణ్, నాగబాబు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

అల్లు కనకరత్నమ్మ కన్నుమూశారనే వార్త తెలియగానే చిరంజీవి, తన సతీమణి సురేఖతో కలిసి ఉదయాన్నే అల్లు నివాసానికి చేరుకున్నారు. అమ్మమ్మ చివరి చూపు కోసం రామ్ చరణ్ 'పెద్ది' షూటింగ్ ఆపేసి హుటాహుటిన మైసూర్ నుంచి హైదరాబాద్ కి వచ్చారు. సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ వంటి మెగా హీరోలు కూడా అల్లు అర్జున్ నాన్నమ్మకి నివాళులు అర్పించారు. కానీ పవన్ కళ్యాణ్, నాగబాబు మాత్రం సోషల్ మీడియా వేదికగా ఆమెకు సంతాపం వ్యక్తం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ నిన్ననే అల్లు కుటుంబాన్ని పరామర్శించారనే విషయం కాస్త ఆలస్యంగా బయటకు వచ్చింది. పవన్ కళ్యాణ్ ఆదివారం అర్ధరాత్రి అల్లు నివాసానికి వచ్చి అల్లు అర్జున్, అల్లు అరవింద్ లను పరామర్శించారు. వైజాగ్ లో నిర్వహించిన 'సేనతో సేనాని' కార్యక్రమం ముగిసిన వెంటనే పవన్ హైదరాబాద్ వచ్చి, నేరుగా బన్నీ నివాసానికి వెళ్లారు. అల్లు కనకరత్నమ్మ మృతికి తన సంతాపాన్ని ప్రకటించారు. బన్నీ, అల్లు అరవింద్ పక్కనే కూర్చొని వారిని ఓదార్చారు. కాసేపు మాట్లాడిన తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఇంటికి పవన్ కళ్యాణ్ వెళ్లిన వీడియోలు ప్రస్తుతం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బన్నీ, అల్లు అరవింద్ లతో జన సేనాని కలిసి ఉన్న ఫోటోలు కూడా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. గత కొంతకాలంగా మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య విబేధాలు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న వేళ.. వీరంతా ఒకచోట కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరణం మన నుంచి మనుషుల్ని దూరం చేస్తుందని అంటారు.. అదే మరణం దూరమైన మనుషుల్ని దగ్గర చేస్తుంది అనడానికి ఈ ఫోటోనే సాక్ష్యం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# కాంచన 4'లో రష్మిక.. లారెన్స్ పెద్ద ప్లానింగే



శాండల్‌వుడ్‌లో కెరీర్ స్టార్ట్ చేసి టాలీవుడ్ మీదుగా బాలీవుడ్‌లో పాగా వేసింది కన్నడ బ్యూటీ రష్మిక మందానా . ఇటీవల యానిమల్, పుష్ప 2, ఛావా, కుబేర చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందుకుంది. వచ్చే దీపావళికి 'థామా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది. ఆయుష్మాన్ ఖురానా హీరోగా తెరకెక్కిన ఈ హారర్ లవ్‌స్టోరీ అక్టోబర్ 21న రిలీజ్ అవుతోంది. ఇటీవలే ఇందులో తడక అనే పాత్రలో నటిస్తోన్న రష్మిక ఫస్ట్ లుక్‌ని మేకర్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. రష్మిక మరో చిత్రం 'మైసా'లో యోధురాలిగా నటిస్తోంది. ఇందులో రక్తంతో తడిసిన మొహంతో కత్తి పట్టుకుని యాక్షన్ అవతార్‌లో కనిపిస్తోంది. ప్రస్తుతం రష్మిక నటించిన తెలుగు సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' కూడా విడుదలకు సిద్ధంగానే ఉంది.

తాజాగా రష్మిక మందానా మరో హారర్ మూవీలో నటించనున్నట్లు తెలుస్తోంది. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తూ తానే స్వయంగా దర్శకత్వం వహిస్తోన్న 'కాంచన' సినిమా ఎం పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఫస్ట్ మూవీ 'ముని'లో లారెన్స్ సరసన వేదిక నటించగా , సెకండ్ మూవీ 'కాంచన'లో లక్ష్మీరాయ్ అందాలు ఆరబోసింది. ఈ మూవీలో సీనియర్ నటుడు శరత్‌కుమార్ హిజ్రాగా నటించడం విశేషం. ఆ తర్వాత లారెన్స్, నిత్యా మీనన్, తాప్సి కలిసి కాంచన 2(తెలుగులో 'గంగ')లో నటించారు. ఆ తర్వాత 2019లో 'కాంచన 3'తో మరో హిట్ అందుకున్నాడు లారెన్స్. ఈ మూవీలో వేదిక, ఓవియా, నిక్కీ తంబోలి, రష్యా నటి రి జావి అలెగ్జాండ్రా కీలక పాత్రల్లో నటించగా లారెన్స్ ద్విపాత్రాభినయం చేశాడు. ప్రస్తుతం రాఘవ లారెన్స్ తన తమ్ముడు ఎల్విన్‌తో కలిసి 'బుల్లెట్టు బండి' అనే మూవీలో నటిస్తున్నాడు. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహిస్తున్నారు.

'కాంచన' సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన రాఘవ లారెన్స్.. ప్రస్తుతం ' కాంచన 4 ' మూవీ తీసే పనిలో ఉన్నారు. ఇందులోనూ ఆయనే హీరో కాగా.. పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రంలో రష్మిక మందానా కూడా ప్రత్యేక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై చర్చలు కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. 'కాంచన' సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. తన చిత్రాలతో లారెన్స్ ఎంతగా భయపెడతాడో.. హీరోయిన్ల గ్లామర్‌పై అంతకుమించి ఫోకస్ పెడతాడు. 'కాంచన 4'లో రష్మికని ఏ మేరకు వినియోగించుకుంటాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఇంకెన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయ్రా బాబూ

సూపర్‌స్టార్ రజినీకాంత్ ఇటీవల 'కూలీ'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నా కలెక్షన్లు ఫర్వాలేదనిపించింది. రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లతో రజినీ స్టామినా ఏంటో నిరూపించింది. రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2'లో నటిస్తున్నారు. అంతేకాకుండా 'కల్కి 2898ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో మరో సినిమా చేయనున్నారని ఇటీవల వార్తలొచ్చాయి. అయితే రజినీకాంత్ ఫోకస్ అంతా ఇప్పుడు 'జైలర్ 2' మీదే ఉంది. గతంలో వచ్చిన 'జైలర్' మూవీకి సీక్వెల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్‌లతో పాటు నందమూరి బాలకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఏపీకి చెందిన పవర్‌ఫుల్ పోలీస్‌గా 10 నిమిషాల పాటు బాలయ్య కనిపించనున్నారట. ఇందుకోసం ఆయన ఏకంగా రూ.22 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు వార్తలొచ్చాయి. 'జైలర్ 2'పై తలైవా ఫ్యాన్స్ భారీ హైప్‌తో ఉన్నారు. ఇందులో వచ్చే ట్విస్టులు, క్యామి యో రోల్స్ గురించ వచ్చే వార్తల గురించి ఆసక్తి కనబరు స్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటిస్తోందట. దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోయినా న్యూస్ మాత్రం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె ఎలాంటి పాత్రలో నటించబోతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ న్యూస్ విన్న రజినీ ఫ్యాన్స్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేశాడని అంటున్నారు. గతంలో వచ్చిన 'జైలర్' మూవీకి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన సంగతి తెలిసిందే. సుమారు రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం కోలీవుడ్‌లో హయ్యస్ట్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని రజినీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించి వచ్చే అప్‌డేట్స్ ఆకట్టుకుంటున్నాయి. రజినీకాంత్ సూపర్‌క్రేజ్, నెల్సన్ దిలీప్ కుమార్ టేకింగ్, అనిరుధ్ మ్యూజిక్, కోలీవుడ్, బాలీవుడ్ స్టార్ల క్యామియోలతో ఈ మూవీ స్థాయి ఎక్కడికో వెళ్లిపోయేలా కనిపిస్తోంది. అయితే 'జైలర్' మాదిరిగానే సీక్వెల్‌తోనూ నెల్సన్ మ్యాజిక్ రిపీట్ చేస్తాడా.. అంచనాల్ని అందుకోగలడా అన్నది చూడాలి.





# డైలాగ్ కింగ్ సినీ ప్రస్థానానికి 50 ఏళ్లు..
# శ్రీవారిని దర్శించుకున్న సాయికుమార్ ఫ్యామిలీ

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ఈ ఏడాదితో ఇండస్ట్రీలో 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకోనున్నారు. 1975 లో 'దేవుడు చేసిన పెళ్లి' సినిమాతో బాలనటుడిగా తెరంగేట్రం చేసిన ఆయన, గత ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయి కుమార్ తన కుమారుడు ఆది, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామి వారిని దర్శించుకు న్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనా యకుల మండపంలో సాయి కుమార్ ఫ్యామిలీకి పండితులు శీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# బాలయ్యని చూస్తే కొట్టాలనిపిస్తుంది





గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి 'డాకు మహరాజ్'తో హిట్ అందుకున్న ఆయన ప్రస్తుతం బోయపాటి శ్రీను డైరెక్షన్లో 'అఖండ 2'లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని వాయిదా వేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అయితే మళ్లీ ఎప్పుడు రిలీజ్ చేసేది వెల్లడించలేదు. దీని తర్వాత ఆయన గోపీచంద్ మలినేనితో, క్రిష్ జాగర్లమూడితో సినిమాలు చేయనున్నారు. ఈ వయసులో కుర్రాళ్ల కంటే వేగంగా సినిమాలు తీస్తోన్న బాలయ్య ఎనర్జీని చూసేస్తే ముచ్చటేస్తుంటుంది. నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తిచేసుకున్న సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయన్ని ఘనంగా సత్కరించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవల కాలంలో తన బీజీఎంతో బాలయ్య సినిమాలకు ప్రాణం పోస్తున్న తమన్ ఈ కార్యక్రమంలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

'బాలకృష్ణ గారిని చూస్తే నాకు మాటలు రావు. ఆయన్ని ఏదైనా తీసుకుని కొట్టాలనిపిస్తుంది. బాలయ్య సినిమాలంటే మీకు అంత ఎనర్జీ ఎక్కడి నుంచి వస్తుందని చాలామంది నన్ను అడుగుతుంటారు. ఆ విషయం నాక్కూడా తెలియదు. ఆయన సినిమాలకి మ్యూజిక్ చేస్తున్నప్పుడు నా చేతుల్లో కొత్తగా కత్తులు, కర్రలు వచ్చేస్తాయి. అలా ఎందుకు జరుగుతుందో డాక్టర్స్ నా డీఎన్ఏని టెస్ట్ చేయాలి' అని సరదాగా అన్నారు తమన్. 'అఖండ 2' గురించి మాట్లాడుతూ.. ఆ సినిమాతో బాలయ్య బాబు అన్ని రికార్డులు తిరగరాస్తారు. 'అఖండ' కంటే ఎన్నోరెట్లు అద్భుతంగా ఉంటుంది. ఈరోజు బాలయ్య బుక్ రికార్డులు చూస్తున్నారు. త్వరలో రాబోయే 'అఖండ 2'తో ఇండస్ట్రీలో సరికొత్త రికార్డులు చూస్తారు' అంటూ హైప్ పెంచేశారు తమన్. చాలామంది తన కెరీర్‌ని 'అఖండ' బిఫోర్, ఆఫ్టర్ అని అంటున్నారని, తనకి ఇంత పేరు రావడానికి బాలయ్యే కారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ... ఎన్ని సినిమాలు చేశామన్నది తప్ప రికార్డుల గురించి నేను పట్టించుకోను. ఎప్పుడూ నాన్నగారి స్ఫూర్తితోనే ఆయన దారిలో వెళ్తుంటా. ఏపీలో ఫిల్మ్ ఇండస్ట్రీని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయి. కళకి ప్రాంతం, భాషా అన్న భేదం లేదు. తెలుగు సినిమా ఆస్కార్ రేంజ్‌కి వెళ్లింది.




# తను లేకపోతే 'కలాం' బయోపిక్ లేదు



భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ కోసం సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆదిపురుష్ తర్వాత విరామం తీసుకున్న ఆయన, ఈసారి తన శ్రద్ధను మొత్తం ఈ ప్రాజెక్ట్‌పైనే కేంద్రీకరించారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఓం రౌత్, కలాం పాత్రలో నటిస్తున్న హీరో ధనుష్ గురించి ప్రశంసలు కురిపించారు. "ధనుష్ తప్ప ఈ పాత్రను ఎవరూ న్యాయంగా చేయలేరు. ప్రతి సన్నివేశంలో కలాం గారే కనిపిస్తారు" అని తెలిపారు. ఈ బయోపిక్‌లో కమర్షియల్ టచ్‌తో పాటు కలాం గారి జీవితం, స్ఫూర్తిదాయక క్షణాలను చూపించనున్నట్టు ఓం రౌత్ వెల్లడించారు. మొత్తానికి గత చేదు అనుభవాలను నుంచి తేరుకున్న ఓం రౌత్ ఎట్టకేలకు తన నెక్స్ట్ ప్రాజెక్టుని లైన్లో పెట్టాడు. మాజీ రాష్ట్రపతి, భారతరత్నం ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ తీయనున్నట్లు ప్రకటించి అందరితో ఔరా అనిపించాడు.

'కలాం' అనే టైటిల్‌తో తీయబోయే ఈ చిత్రంలో కలాం పాత్రలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రిలీజ్ చేసిన పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఓం రౌత్ 'కలాం' విశేషాలను పంచుకుంటూ హీరో ధనుష్‌పై ప్రశంసలు కురిపించాడు. 'ధనుష్ వర్సటైల్ యాక్టర్. 'కలాం' మూవీకి ఆయన తప్ప మరెవరూ న్యాయం చేయలేరు. కలాం పాత్రలో ఆయన ఒదిగిపోయారు. ప్రతి సీన్‌లోనూ కలాంని గుర్తుకుతెస్తారు. నటనపై ఆయనకున్న అభిమానం అలాంటిది. కలాం బయోపిక్‌లో నటించడానికి ధనుస్ ఒప్పుకోవడం నా అదృష్టం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,